క్లుప్తంగా

హెచ్‌సీఏ అధ్యక్షుడికి వినతి

నల్లగొండ టూటౌన్: నల్లగొండ జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి చొరవ తీసుకోవాలని కోరుతూ జిల్లా క్రికెట్ అసిసోసియేషన్ ప్రతినిధి రహీం బుధవారం హైదరాబాద్‌లో హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావుకు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి జిలాల్లో హెచ్‌సీఏ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత యువతకు క్రికెట్‌లో శిక్షణ ఇవ్వాలని కోరారు. త్వరలోనే జిల్లాలో పర్యటిస్తానని జగన్‌మోహన్‌రావు హామీ ఇచ్చారని రహీం తెలిపారు.

శివాలయానికి విరాళం



చెక్కు అందజేస్తున్న దాత రామకృష్ణ

శాలిగౌరారం: మండలంలోని గురజాల గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయానికి ఇటుకులపహాడ్ గ్రామ చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణ గౌడ్ రూ.1.50 లక్షలు విరాళం చెక్కును బుధవారం గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ నెల 23న ఆలయ ప్రారంభ వేడుకను నిర్వహించనున్నారు. కార్యక్రమంలో గురజాల తాజా మాజీ సర్పంచ్ గుండా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మారం వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కోక యాదయ్య, నాయకులు నక్క మల్లేష్, పొన్నెబోయిన వెంకన్న, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

వేలంపాట నగదు అందజేత

మునుగోడు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు తరగతి గదులు పూర్తిగా శిథిలం కావడంతో ఇటీవల వాటిని అధికారుల అనుమతితో కూల్చివేశారు. కూల్చివేసిన తరగతి గదుల అడుగు భాగంలోని పాత రాయిని మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న రూ.40వేలకు వేలం పాడి దక్కించుకున్నారు. ఆ నగదుకు సంబంధించిన చెక్కును బుధవారం పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం. ఎస్.యాదయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ పందుల పాపయ్యకు అందజేశారు.

1442 ఓటరు దరఖాస్తులు

మర్రిగూడ: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు కోసం మండల వ్యాప్తంగా మంగళవారం వరకు 1442 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ బక్క శ్రీనివాసులు తెలిపారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దరఖాస్తుల పరిశీలన కొనసాగుతోందని పేర్కొన్నారు.

డేనియల్ వర్ధంతి

నల్లగొండ టౌన్: రిటైర్డ్ అధికారి గండమళ్ల డేనియల్ 10వ వర్ధంతిని బుధవారం స్థానిక మదర్‌థెరిస్సా హోమ్, లెప్రసీ హెల్త్ సెంటర్లో నిర్వహించారు. ఈ సందర్భంగా డేనియల్ సతీమణి పుష్ప బియ్యం పంపిణీ చేశారు. అదే విధంగా స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో రోగుల సహాయకులకు అల్పాహారం అందజేశారు. ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ అనితారాణి, డాక్టర్ పుల్లారావు, సింగం లక్ష్మి, యాస సరళ, జెల్లా ఇందిర, హేమలత, రాము తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ



అభ్యాసన సామర్థ్యాలను పరిశీలిస్తున్న నోడల్ అధికారి భిక్షం

గట్టుప్పల్(చండూరు) : గట్టుప్పల్ మండలం తేరట్‌పల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం మండల నోడల్ అధికారి ఎడ్ల భిక్షం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను, తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి, సీఆర్పీ సైదులు ఉన్నారు.

బాల్యమిత్రుడికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న బాల్యమిత్రులు

చిట్యాల: ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న బాల్యమిత్రుడి వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు చిట్యాల ఉన్నత పాఠశాలకు చెందిన 1988–89 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు విద్యార్థులు. చిట్యాల పట్టణానికి చెందిన నూనె శ్రీనివాస్ అనారోగ్యానికి గురై కామినేని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి వైద్యఖర్చుల కోసం బాల్య మిత్రులు బుధవారం రూ.10వేల నగదు అందజేశారు. శ్రీనివాస్ కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిరిగిరి దశరథరెడ్డి, గంజి వెంకటేశం, చిరుమర్తి యాదయ్య, ఏళ్ల వెంకన్న, కూరెళ్ల యాదయ్య, పల్లె వెంకన్న, ఏళ్ల మల్లేష్, దాడి అరుణ, గడ్డం వరలక్ష్మి, కోడి జానకి తదితరులు పాల్గొన్నారు.

వారు నాటారు.. వీరు నరికారు

- హరితహారంలో కరెంట్ తీగల కింద మొక్కలు నాటించిన అధికారులు
- తీగలకు అడ్డువస్తున్నాయని నరికివేస్తున్న విద్యుత్ సిబ్బంది

చిట్యాల: అటవీ శాతం పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో మొక్కల పెంపకాన్ని చేపట్టింది. ఇందుకోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఉద్యమంగా మొక్కలను నాటారు. కానీ సరైన ప్రణాళికను సంబంధిత శాఖల అధికారులు రూపొందించలేదు. దీంతో ఏపుగా పెరిగిన మొక్కలు విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్నాయని విద్యుత్ శాఖ అధికారులు తొలగిస్తున్నారు. చిట్యాల పట్టణంలోని భువనగిరి రోడ్డు వెంట, చిట్యాల నుంచి ఉరుమడ్ల గ్రామానికి వెళ్లే దారికిరువైపులా కిమీల దూరం మేరకు ఏపుగా పెరిగిన చెట్ల నరికివేశారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారి పోవడంతోపాటుగా లక్షలాది రూపాయల ప్రజాధనం వృథా అవుతోంది.

విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్నాయని..

చిట్యాల మున్సిపాలిటీలోని భువనగిరి రోడ్డుతోపాటు చిట్యాల నుంచి ఉరుమడ్ల గ్రామానికి వెళ్లే దారికిరువైపులా హరితహారం కార్యక్రమంలో వందలాది మొక్కలను నాటారు. ఆ మొక్కలను రోడ్డుకిరువైపులా విద్యుత్ స్తంభాల మధ్యలో ఉన్న విద్యుత్ వైర్ల కింద నాటారు. ప్రస్తుతం ఆ మొక్కలు విద్యుత్ వైర్లను తగిలేలా ఏపుగా పెరిగాయి. ఈదురుగాలులు వీచినప్పుడు మొక్కల కొమ్మలు విద్యుత్ వైర్లకు తగిలి షార్ట్‌సర్క్యూట్ జరిగి తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది.



చిట్యాల-ఉరుమడ్ల గ్రామాల మధ్య రోడ్డుకు ఇరువైపులా నరికివేయబడిన చెట్లు

దీంతో ఇటీవల విద్యుత్ వైర్ల కింద ఏపుగా పెరిగిన వందలాది చెట్లను సగానికిపైగా కాండం వరకు నరికివేశారు. చిట్యాల మండలంలోని పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

ప్రణాళిక లేకపోవడంతోనే..

హరితహారం కార్యక్రమంలో లక్ష్యానికి అనుగుణంగా రోడ్డుకిరువైపులా అధికారులు మొక్కలు నాటారు. రోడ్డుకిరువైపులా ఉన్న ప్రైవేటు వ్యక్తులకు చెందిన వ్యవసాయ భూముల్లో మొక్కలను నాటే పరిస్థితి లేదు. చేసేది లేక విద్యుత్ వైర్ల కిందనే మొక్కలు నాటి సంరక్షించారు. అవి ఏపుగా పెరగడంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుండడంతో మొక్కలను తొలగించే పరిస్థితి ఏర్పడింది. సంబంధిత అధికారులు స్పందించి ప్రణాళిక ప్రకారం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

కాండం వరకు నరికివేశారు



చిట్యాల–ఉరుమడ్ల గ్రామాలకు వెళ్లే రోడ్డుకిరువైపులా విద్యుత్ వైర్ల కిందనే మొక్కలను నాటారు. అవి ఏపుగా పెరిగి విద్యుత్ వైర్లకు తగులుతుండడంతో వందలాది మొక్కలను కాండం వరకు నరికివేశారు. సంబధిత శాఖల అధికారులు తగిన ప్రణాళికతో రోడ్డుకు దూరంగా, విద్యుత్ వైర్ల కింద కాకుండా దూరంగా మొక్కలను నాటేలా చర్యలు తీసుకోవాలి.

–పల్లపు బుద్ధుడు, ఉరుమడ్ల, చిట్యాల మండలం

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఆదరించాలి

కనగల్: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గార్లపాటి జితేందర్ కోరారు. బుధవారం కనగల్ మండల పరిధిలోని జి యడవల్లి గ్రామపంచాయతీతోపాటు ఆవాస గ్రామం మదనాపురంలో గావ్ చలో అభియాన్(పల్లెకు పోదాం, వార్డుకు పోదాం) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశం మరింత అభివృద్ధి చెందాలంటే మూడోసారి కూడా మోదీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈసారి తెలంగాణ ప్రజల్లో చైతన్యం, మార్పు వచ్చిందని, రాష్ట్రంలో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ఆయన వెంట బీజేపీ మండలాధ్యక్షుడు పులకరం భిక్షం, ప్రోగ్రాం కన్వీనర్ తిరందాసు కనకయ్య, పోలోజు భిక్షమాచారి, పంతంగి సైదులు, నీలకంఠం వెంకన్న శక్తి కేంద్రం ఇన్‌చార్జ్, బూత్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

మాడుగులపల్లి: అన్నివర్గాల సంక్షేమానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందని బీజేపీ మండల నాయకుడు సురేందర్‌రెడ్డి అన్నారు. 'గావ్ చలో బస్తీ చలో అభియాన్' కార్యక్రమంలో భాగంగా బుధవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలతో కలిసి స్థానికులకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఆదరించాలని కోరారు. దేశ రక్షణ, సమగ్రాభివృద్ధి నరేంద్రమోదీతోనే సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు బొమ్మకంటి నర్సింహ, కిసాన్ మోర్చా జిల్లా నాయకుడు గడ్డం వెంకట్‌రెడ్డి, జాన్‌రెడ్డి, జానకిరాంరెడ్డి, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కనగల్ : మాట్లాడుతున్న గార్లపాటి జితేందర్

బంద్‌ను జయప్రదం చేయాలి

నల్లగొండ టౌన్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న నిర్వహించనున్న భారత్‌బంద్‌లో కార్మికులు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారి అయిలయ్య పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో బంద్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. చినపాక లక్ష్మీనారాయణ, ఊట్కూరి నారాయణరెడ్డి, ఎండీ సలీం, దండెంపల్లి సత్తయ్య, అద్దంకి నర్సింహ, సత్యనారాయణ, సైదాచారి ప్రభు, శ్రీనివాసచారి పాల్గొన్నారు.

కొనసాగిన ఉచిత వైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

నల్లగొండ టూటౌన్: గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి–అఖిలరెడ్డి ఆధ్వర్యంలో 2వ రోజు నల్లగొండ పట్టణంలోని గుత్తా క్యాంపు కార్యాలయంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 150 మందికి పైగా వైద్యశిబిరానికి హాజరు కాగా వైద్యులు ఉచితంగా క్యాన్సర్, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. దంత వైద్య పరీక్షలు కూడా నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ యామ కవిత, వనం వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు హరికృష్ణ, అయితగాని స్వామి, కంచర్లకుంట్ల గోపాల్‌రెడ్డి, నాగులంచ వెంకటేశ్వరావు, పాదురు ఇంద్రసేనారెడ్డి, దోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో చిన్నారులకు అక్షరాభ్యాసం

మర్రిగూడ: మండలంలోని లెంకలపల్లి పరిధిలోగల అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మిర్యాల పద్మ ఆధ్వర్యంలో బుధవారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, ఏఎన్‌ఎం జ్యోతి, అంగన్‌వాడీ టీచర్ ఆండాలు, ఆశా కార్యకర్తలు పద్మ, సైదాబీ, తదితరులు పాల్గొన్నారు.



అక్షరాభ్యాసం చేయిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ

'సీఎంకు బాల్క సుమన్ క్షమాపణ చెప్పాలి'

నకిరేకల్ : సీఎం రేవంత్ రెడ్డిని అసభ్య పదజాలంతో దూషించిన బాల్క సుమన్.. సీఎంకు క్షమాపణ చెప్పాకే నకిరేకల్ నియోజకవర్గంలో పర్యటించాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు కొమ్మనబోయిన సైదులు, అల్లి అంజన్‌యాదవ్ అన్నారు. నకిరేకల్‌లో బుధవారం జరిగిన ఎన్ఎస్‌యూఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 13న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ సభకు నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాల్క సుమన్‌ను నియమించినందున, ఆయన ఇక్కడ పర్యటించాలంటే ముందుగా సీఎం రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు జిల్లా పృథ్వీ, భీమనపల్లి సతీష్, మాద వంశీ, బాబా, అనుములు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలి



తిప్పర్తిలో శానిటేషన్ డ్రైవ్‌లో పాల్గొన్న ఆర్డీఓ రవి, ఎంపీ విజయలక్ష్మి



కట్టంగూర్: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

చండూర్ : గ్రామాల్లోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం ఆయన గట్టుప్పల్ మండల కేంద్రంలోని పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్‌ను జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ముందుగా ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఈ నెల 14వ తేదీ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎంపీడీఓ యాకూబ్‌నాయక్, ఎంపీఓ రాణి, కార్యదర్శి షఫీ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, సిబ్బంది యాదయ్య, సురేష్ నాయక్ ఉన్నారు.

రామగిరి(నల్లగొండ): ప్రజారోగ్య పరిరక్షణే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆర్డీఓ రవి, తిప్పర్తి ఎంపీపీ నాగులంచ విజయలక్ష్మిలింగావు అన్నారు. బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. తిప్పర్తి, ఇండ్లూరు గ్రామాల్లో రోడ్లను శుభ్రం చేయడం, గుంతలు పూడ్చడం, పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాలు చేపట్టారు. ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీఓ నరసింహస్వామి, తహసీల్దార్ పద్మ, వెంకన్న, సోమయ్య పాల్గొన్నారు.

కట్టంగూర్ : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని మండల ప్రత్యేక అధికారి విజయేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలవ్యాప్తంగా అధికారులు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అధికారులు, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు కలిసి ర్యాలీ నిర్వహించారు. కట్టంగూర్‌లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను మండల ప్రత్యేక అధికారి పరిశీలించి మాట్లాడారు. ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, ఎంపీఓ అథర్‌ఫర్వేజ్, ఏపీఎం వినోద, ఏపీఓ రాంమోహన్, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ , ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.



మర్రిగూడ: రాంరెడ్డిపల్లిలో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు



చండూర్ :ఎంపీడీఓకు సూచనలిస్తున్న జెడ్పీ సీఈఓ, డీపీఓ



నార్కట్‌పల్లిలో..



మునుగోడు: అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ

నార్కట్‌పల్లి: స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా బుధవారం మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో మురికి కాల్వలను శుభ్రం చేశారు. ఎంపీడీఓ యాదగిరి, వివిధ గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు మోహన్, సత్యనారాయణ, సుభానొద్దీన్, అలేందర్‌రెడ్డి, నరేష్, రమేష్ పాల్గొన్నారు.

మర్రిగూడ: స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా మండల వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు మురుగు కాల్వలను శుభ్రం చేయించారు. ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, ప్రత్యేక అధికారులు తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, డీటీ జూటూరు తారకరామన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు వెన్నమనేని శోభారవీందర్ రావు, ఊరిపక్క సరితనగేష్, సిలివేరు విష్ణు, ఏర్పుల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ ఆర్.భాస్కర్ గౌడ్ సూచించారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో పంచాయతీ సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ ఎం.నరేందర్, ఎంపీఓ సుమతల, డిప్యూటీ తహసీల్దార్ ఎన్.నరేష్ పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



చిట్యాల: వట్టిమర్తిలో విద్యార్థులతో ఉపాధ్యాయులు



చండూరు : పుల్లెంల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు



మర్రిగూడ: విద్యార్థులతో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు

చండూరు : మండలంలోని పుల్లెంల ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంద్రయ్య ఉపాధ్యాయులు భిక్షం, మధు, ప్రసాద్, శ్రీనివాస్, అటెండర్ బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మర్రిగూడ: మండలంలోని మేటిచందాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. తమతోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో నామాపురం ఎంపీటీసీ ఊరిపక్క సరితనగేష్, మాజీ సర్పంచ్ జంగిలి లక్ష్మీప్రసన్నరవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని వట్టిమర్తి ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పీఏసీఎస్ డైరెక్టర్ నర్రా మోహన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం తాజా మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డిని, మాజీ ఉప సర్పంచ్ సాగర్ల నరేష్‌ను విద్యాకమిటీ చైర్మన్ జాల యాదగిరి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పందిరి రమేష్, ఉపాధ్యాయులు ఎన్.యాదయ్య, పెరుమాళ్ల ఆనంద్, పి.రామకృష్ణ, సూర్యప్రకాష్, నీరజ, రాజు, మధు పాల్గొన్నారు.

అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

సంస్థాన్ నారాయణపురం: అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని ఎంపీపీ గుత్తా ఉమాదేవి అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఎంపీపీ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, ఎంపీటీసీలు బచ్చనగోని గాలయ్య, మర్రి వసంత, ఈసం యాదయ్య, నర్రి పావని, గడ్డం రాములమ్మ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

కోర్టు పనిదినాల క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వాకిటి శ్రీనివాస్

మిర్యాలగూడ టౌన్: ఆలిండియా లాయర్స్ యూనియన్(ఐలూ) ఆధ్వర్యంలో ముద్రించిన కోర్టు పనిదినాల క్యాలెండర్‌ను బుధవారం స్థానిక బార్ అసోసియేషన్ భవనంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వాకిటి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐలూ క్యాలెండర్‌లో కోర్టు పనిదినాలతో పాటు తదితర సమాచారం ఈ క్యాలెండర్‌లో ఉంచడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గేమ్స్ సెక్రటరీ కొంక వెంకన్న, ఎం. మల్లేష్, మిర్యాలగూడ కోర్టు ఐలూ యూనియన్ అధ్యక్షుడు పూసపాటి పరమేష్, ధీరావత్ రవినాయక్, బహునూతల వేణుగోపాల్‌రావు, నాగేంద్ర, మస్తాన్, రాజశేఖర్, ఎం. రాములు, ఆర్. సైదులు, అనంతుల దుర్గాభవాని, మౌనిక, రాములు, శ్రీనివాస్, పలువురు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామి విగ్రహ ఊరేగింపు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని పాత బస్తీలో ఈ నెల 11న ప్రతిష్ఠించనున్న 18 అడుగుల అభయాంజనేయ స్వామి ఏకశిలా విగ్రహ ఊరేగింపు బుధవారం ఘనంగా జరిగింది. పట్టణంలోని మర్రిగూడ ఎల్లమ్మ ఆలయం నుంచి క్లాక్ టవర్ మీదుగా డప్పు వాయిద్యాలు, కోలాటాలు, భజనలతో పాతబస్తీ హనుమాన్ ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. భక్తులు మంగళహారతులతో విగ్రహానికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, బండారు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ ర్యాలీలో నృత్యం చేస్తున్న మహిళలు



ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, తదితరులు



ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్



ర్యాలీలో అలరించిన వేషధారణ

నూతన కమిటీ ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల సంఘం సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు భీమిడి మాధవరెడ్డి సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఓరుగంటి లింగస్వామి, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు శంకర్, కోశాధికారి చిలువేరు శేఖర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.